*‘‘కళ’’ను గురించి యే మాత్రం తెలియనివాళ్ళు "అధికార కళ"ను ప్రచారిస్తే. కళ స్థితీ, కళాకారుల గతీ... అధోగతే!*

## ఈనాడు ‘ఆసియాఖండ జ్యోతి’ బుద్ధుడి 2,500వ జయంతి. మన దేశంలోనూ, ప్రపంచంలో అనేక ప్రాంతాల్లోనూ సభలూ, సమావేశాలూ, కళాప్రదర్శనలూ కోలాహలంగా జరుపుతున్నారు.

**పట్నంలో మ్యూజియం థియేటర్లో ఏర్పాటైన మహాసభలో మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ప్రసంగిస్తారు.**

అక్కడే ఒకహాల్లో భారీయెత్తున చిత్ర కళా ప్రదర్శనకూడా ఏర్పాటు చేయబడి. యిద్దరు ప్రముఖ ప్రాంతీయ చిత్రకారులు బుద్ధుడి జీవితంలోని ప్రముఖ ఘట్టాలను అద్భుత శిల్ప నైపుణ్యంతో వేసిన వర్ణ చిత్రాలు ప్రదర్శితమౌతాయి. ఇందుకు ప్రభుత్వంవారు విరివిగా వ్యయంచేశారు కూడా. ఈ ప్రదర్శనకూడా మన ముఖ్య మంత్రిగారే ఆవిష్కరించేందుకు అంగీక రించడం మరొక విశేషం.

2,500 సంవత్సరాలనాటి ఆ బుద్ధుడు ఈనాటికీ ఇంకా ఆయన బోధలతో మన మధ్య సజీవంగా వుండడం మన ఘనత కాక మరేమిటి? అలాగే ఇంకెందరో మహాపురుషులు మన దేశ శ్రేయస్సుకూ. మన బాగుకూ తమ జీవితాల్ని అర్పణచేసి తమ ఆశయాల్ని (చరిత్ర పొడుగూతా) మనరక్తమాంసాల్లోకియిమిడించిమనల్నో ఉత్తమ పౌరుల్నిగా మలచటమూ - అలా మనల్ని మనం మలుచుకోటం కూడా మన ఘనత కిందే జమవడమూ జరిగినై.

సాయంకాలం దగ్గరపడ్తున్న కొద్దీ బుద్ధజయంతి కోలాహలం పెచ్చుస్తాయి నందుకోటం స్ఫుటంగా తెలుస్తున్నది. సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి గారి సభా ప్రసంగం. సాయంత్రం 6-30 గంటలకు వారు చిత్రకళా ప్రదర్శనావి ష్కరణ చేతురనీ పత్రికల రాత.

అందుకు ఆయన వచ్చేదారి పొడు గూతా కొబ్బరాకుల చాందినీ గేట్లూ, పందిళ్ళూ, రోడ్లకు నిలువుగానూ, అడ్డం గానూ రెపరెపలాడ్తున్న రంగురంగులకాగి తాల తోరణాలూ, మంత్రిగారికి ఆహ్వానం తెలిపే బేనర్లూ, రోడ్లకు రెండుపక్కలా వున్న ఎలక్ట్రిక్ పోస్టలకు పైభాగాన్నుండే లైట్లేగాక, ఆ పోస్టల మధ్య భాగాల్లోనూ ట్యూబులైట్లు కట్టబడడమేగాక పది గజా లకో సరువుడు పోస్టు అదనంగా పాతించ బడి వాటికీ ట్యూబులైట్లు కట్టబడి. విషయం కాస్త ఘనమైంది గనుక సాయం కాలం 5 గంటలనుంచే ఆ లైట్లన్నీ కళ్ళు జిగేల్మంటూ వెలిగి, ఆ రంగు రంగుల తోరణాలూ, బేనర్లరెపరెపల్తోనూ ఆనాటి కార్యక్రమం ఓ ఫక్కీని అందుకుంది.

పట్నంలో ఒక పేటలోని ఒక కాలనీ తాలూకూ కొన్ని శాఖలకు సంబంధించిన ఓ పదిమంది వ్యక్తులు— కొంత ముహ పరిచయాలుండీ లేక— తలో పద్ధతిలో— తాహతులవారీగా సకాలంలో మ్యూజియం చేరి, కార్యక్రమాలకు యింకా వ్యవధి వుండడంవల్ల, అక్కడి పచ్చికబయల్లో ఓ కూటమిగా— దశగ్రహ— చేరి కూచు న్నారు.

ఈ దశగ్రహ కూటమిగా కూడిన ఈ వ్యక్తులు వరసక్రమంలో ఒకరు డాక్టరూ, యింకోరు కెమిస్టూ, మరొకరు లెదరు టెక్నాలజిస్టూ, ఒక ఇంజనీరూ, ఇద్దరు కేవలం మేధావులూ, ఒక రిటైర్డు మేస్టరూ, ఒక రచయితా, యిద్దరు విద్యా ర్థులూ అయివున్నారు.

ఈ కూటమికి కొంచెం సమీపంలో యిద్దరు మధ్య వయసు వ్యక్తులు తెల్ల జుబ్బాలూ, తెల్లపైజమాల్తో కోరా రంగు సిల్కు వుత్తరీయాలు వల్లెవాటుగా వేసు కుని కూచునున్నారు. ఇంకా అక్క డక్కడ గుంపులుగా కూచున్న ‘జయంతి’ ఆసక్తిపరులు చాలా మంది వుండి. అందరూ ఒకేసారి మాట్లాడుకుంటున్నారు గజిబిజిగా.

గడియారాలు సుమారు 6—45 గంటలు సూచిస్తూండగా మనసులు కుతకుతమంటూ వుడుకుతున్న ఆ చదువూ సంస్కారా లుండి అక్కడ కాసక్తితో చేరిన ఆ సామా జికులకు వార్త చేరింది. ముఖ్య రాష్ట్ర వ్యవ హారాలపై ఢిల్లీపట్నం వెళ్ళిన ముఖ్య మంత్రిగారు విమానం మిస్టేకులవల్ల ఆల స్యమై, యికమీద యెప్పుడువచ్చి చేరినా చేరగలరని ఆ వార్త.

“భేష్ ! ముచ్చటగానూ, వేడుగ్గానూ వుంది యివాల్టి వ్యవహారం!” అన్నాడు దశగ్రహ కూటమిలో ఒకడైన రిటైర్డు మాస్టరు.

“తమరు సెలవిస్తున్న ఆంతర్యం ?” అడిగాడు యింకోగ్రహం ఓ విద్యార్థి.

“ఈనాడు మహా విశేషం అంటున్న ఆ బుద్ధ జయంతా మరి ! తత్ కారణార్థమై యిక్కడీ విధంగా చేరిన వందల పెద్ద మనుష్యుల్నిరకంగా ఈ బయల్లో మెలి కలు తిరిగిపోతూ పడేసి వుంచడంవల్ల మన





# బుద్ధం శరణం గచ్ఛామి

మా. గోఖలే

ముఖ్యమంత్రిగారి పరువే విధంగా దక్కుతుందో నాకర్థం కావడంలేదు!" అని విచారం వెలిబుచ్చాడు, రిటైర్డు.

"మరా విమానానికి రిపేరేదో వచ్చిందంటున్నారే?" అన్నాడు విద్యార్థి.

"టాం పాయ్ రిపేర్లు! యిది మన ముఖ్యమంత్రిగారివిషయం అనుకున్నారా, గొర్రెపోతు తోకనుకున్నారా? మంత్రుల వ్యవహారమంటే రాకెట్లను తలదన్నే జను విమానాలు హాజరవుతయ్ అలా వారు మీట నొక్కారంటే- మరాపని వారు చేయరే!" నిరుత్సాహంగా అన్నాడు, రిటైర్డు.

"చిక్కతిమి పక్కకై వడిన్?" అన్నాడు, విద్యార్థి.

"చాల్లేవోయ్ మీ సరసం - అసలే అరికాలిమంట బుర్రకెక్కి మతోతుంటేనూ?" చిరాగ్గా అన్నాడు ఇంజనీరు.

"అసలు మ్రేలకం గడ్డితిన్నది నేనూ నా బుద్ధీనూ! ఈ బుద్ధ జయంతికి చచ్చినట్టు సెలవిచ్చి తీర్తారు. ఓ పిక్నిక్కు వెళ్ళి పార్టీ చేసుకుందాంరా 'టెంపీ' అనా వెంకట్రావు చెవులో కోడై కూసికూసి నా గుండెలు పడిపోయినా విన్నాడావాడూ? ఇవాళిక్కడ మహా మజాగా వుంటుంది. రకరకాల రంగుల క్లాసుబొమ్మ లొస్తయ్ సరదాగా-అని నన్నిక్కడ కలుస్తా నన్నవాడు ఏడీ, యెక్కడా?" కసుముల్తా అన్నాడు కెమిస్టు.

"ఇందుగల డందులేడని సందేహము వలదు. ఎందెందు వెదకిచూచిన అందందే గలడు-వాడు కలడో లేడో!" కవనం వలికాడు విద్యార్థి.

"ఎవరివోయి నువ్వా—ఏ కాలేజీ?" ఝాడించి అడిగాడు కెమిస్టు.

"మావాడు యితర కాలేజీ ప్రొఫెసర్లతో సరదాగా మాట్లాట్టానికి ముచ్చటపడ్తాడండీ!" అన్నాడు రెండో విద్యార్థి.

"అడుక్కుతిన్నట్టుంది, మీముచ్చట్లూ

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియష్టర్ చీరలు..
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు ....వగైరాలకు
విజయ షో రూమ్
విజయవాడ-2.

HIGH STANDARED BOOKS
Choice of Millions
రేడియో అండ్ ట్రాన్సిస్టర్ గైడు 35/-
300 కుటీర పరిశ్రమల గైడు30/-
సెక్స్ అట్లాస (యు.ఎస్.ఎ ప్రచురణ) -
15/పడక గదిలో 68 రంగుల ఫోటోలు
15/- పురుషుడు స్త్రీని వశపరచుకునే -
విధానం15/- కామ సూత్రాలు —
(వాత్సాయన)15/- కోక శాస్త్రం —
(112 బొమ్మలతో)15/- 144 రహస్య -
కెమెరా ఫోటో అల్బమ్ 30/-
POSTAGE Rs. 4/-Extra
STAR BOOK DEPOT
(AJW) Aligarh-35

మీరూ ! అట్టేచూస్తే మనకిక్కడ సరిపడినంత కాలక్షేపం వుండేట్టుందే ?" అన్నాడు కెమిస్టు విద్యార్థుల వాలకం గమనించి.

"తర్కము కూడదు !" అన్నాడో విద్యార్థి.

సోడాలవాళ్ళొచ్చి దశగ్రహ కూటమి సభ్యుల చేత తలో సోడా తాగించి వెళ్లారు.

"అసలీ బుద్ధు డెవరో ?" అన్నాడు ఇంజనీరు, తన ఆలోచన అందరకూ వినపడేట్టుగా.

"ఒక వేదాంతి." అన్నాడు లెదరు.

"ఆ విషయం అందరికీ తెలుసు - నా వుద్దేశ్యం బుద్ధుడే ప్రాంతాలవాడని ?" అన్నాడు ఇంజనీరు.

"గుంటూరు వద్ద అమరావతి వాస్తవ్యుడనుకుంటా" అన్నాడు లెదరు.

"ఏమిటి దాఖలా ?" అడిగాడు ఒక మేధావి.

"ఇవాళ దాఖలా అని చరిత్రకారులంటున్నది రేపు వాళ్ళే ఆ దాఖలా నిజం కాదంటారే !" అన్నాడు రెండో మేధావి.

"లెదరుగారు చెప్పింది నిజం అయేందుకు చాలా దాఖలా లున్నాయ్. మన ఆంధ్రదేశంలో బౌద్ధమతం వ్యాప్తి అయినంతగా యింకే ప్రాంతంలోనూ వ్యాప్తి కాలేదనేందుకు దాఖలాగా ఆంధ్రలో యెక్కడపడ్తే అక్కడ బౌద్ధ స్తూపాలూ, బౌద్ధ శిల్పాలూ బయటపడ్డయ్యంటారు. దీని అర్థం బుద్ధుడిక్కడివాడు గాక మరింకెక్కడివాడూ కాడు గనకనే అని అనుకోవచ్చు. పైగా అమరావతిలో చాలా పెద్ద స్తూపం వుండేదట. స్తూపం అంటే గోరీ అని చెప్పనే అక్కర్లేదు. యింకా యితర చోట్ల వున్న స్తూపాలు చిన్నవి గనక అమరావతి స్తూపం బుద్ధుడి గోరీ అయి వుండాలి." అన్నాడు డాక్టరు.

"బుద్ధుడక్కడమరణించకపోతే ఆయన స్తూపం అమరావతిలో వుండదు," అన్నాడు లెదరు.

"సామాన్యంగా జన్మస్థలాల్లోనే వారు మరణించిన గోరీలుంటయ్. గనుకబుద్ధుడు మన అమరావతీ వాస్తవ్యుడవటం చచ్చినట్టు ముమ్మాటికీ నిజం కావచ్చు. అందులో అంత పెద్ద స్తూపం బుద్ధుడంతవాడికే కేటాయిస్తారు!" అన్నాడు డాక్టరు.

"పెద్దచచ్చుకు పెద్ద స్తూపం, చిన్న చచ్చులకు చిన్న స్తూపాలూ !" అన్నాడు విద్యార్థి.

"మరి, నాగార్జున కొండవద్ద యింకో పెద్ద స్తూపం అమరావతంతే వుందే. దాని విషయం ఏమంటారూ ?" అడిగాడు కెమిస్టు.

"అది కొంచెం లేటుగా కట్టింపై వుండవచ్చు ! పైగా బుద్ధుడక్కడ కొన్నాళ్ళు తన ప్రచారం ఎందుకు చేసి వుండకూడదూ ? అందువల్ల అక్కడా ఆయన జ్ఞాపకార్థం అంత పెద్ద స్తూపం లేచివుండవచ్చు !" అన్నాడు ఇంజనీరు.

"అదీ ఒక పాయింటే !" అన్నాడు విద్యార్థి.

"సమస్య ఒక దారి కొస్తున్నదని నా అభిప్రాయం. బుద్ధుడు అమరావతిలోనే పుట్టి, తన మృత్యుదశలో నాగార్జున కొండ వద్ద వుండటం సంభవించినందువల్ల కూడా ఈ రెండు స్తూపాలీరకంగా మనల్ని తికమక పెడ్తుండవచ్చు!" అన్నాడో మేధావి.

"అన్నట్టు- ఇంకో పెద్ద తికమకపెట్టే వ్యవహారంకూడా- వన్లోతని- పరిష్కారం కావాల్సి వుండిపోయిందని నా మనవి. బుద్ధ గయలో చాలా పెద్ద బౌద్ధ దేవాలయం ఒకటుంది. అంత పెద్ద బౌద్ధ దేవాలయం భారతదేశంలో మరెక్కడా కనుపించదంటారు ! మన పూర్వీక బౌద్ధులకు మహాపురుషుల జన్మస్థలాల్లో దేవాలయాలు కట్టుకుని పూజలుచేసే ఆచారం ఒకటుందట ! మరి బుద్ధుడి జన్మస్థానం గయ ఎందుక్కాకూడదూ ?" అడిగాడు రెండో మేధావి.

"చారిత్రకాధారాలు బలపడుచుండవచ్చు !" అన్నాడు విద్యార్థి.

"మన ఆంధ్రుడనుకున్న బుద్ధుడు ఉత్తరాదికి వెళ్ళిపోతున్నాడేం కర్మండీ ?" విచారించాడు ఇంజనీరు.

"చరిత్ర లెప్పుడూ క్లిష్టంగానూ, కష్టనష్ట భూయిష్టంగానూ వుండును : మన మందులోని వుపయోగమైనదాన్నే విడదీసి తీసుకొనుట ఉత్తమలక్షణం !" అన్నాడు రిటైర్డు.

"మీఅందరి అనుభవాలూ, అభిప్రాయ సారాంశాలూ సమన్వయిస్తే నా కొక పరిష్కార మార్గం తడ్తున్నది. బుద్ధుడు గయలో పుట్టి, అమరావతిలో బాల్య, కౌమార, యౌవన దశలు గడిపి, వృద్ధాప్యంలో నాగార్జున కొండకు చేరి గతించి వుండవచ్చును" అన్నాడు డాక్టరు.

"చరిత్ర అంచలంచలుగా శిఖరాగ్ర స్థాయిలో అంత్య దశకు చేరినట్లు స్పష్టమగుచున్నది !" అన్నాడు విద్యార్థి.

"అసలు మన వాళ్ళకు మన చరిత్రల్ని పదిలపర్చుకునే అలవాటెక్కడున్నాయ్, చెప్పండి ?" అన్నాడు కెమిస్టు.

"ఆ ఘనతంతా ఆ ఇంగ్లీవారితోనేవెళ్ళిపోయింది ! చూడండీ, అసలీ బౌద్ధమతం చచ్చి కొన్ని శతాబ్దాలైనా ఆ మత ప్రచా

రకుడైన ఆ బుద్ధ ప్రబుద్ధుణ్ని మనవాళ్ళు మళ్ళీ యివాళ బైటికి తోడవలసిన కర్మేం పట్టిందో మీలో ఏ ఒక్కరికైనా బోధ పడిందా ?" పృచ్ఛచేశాడు రిసెర్చి.

"ఇదీ ఒక పోయింటే!" విస్తుపొయ్యాడు విద్యార్థి.

"బుద్ధుడు బౌద్ధమతం ప్రచారం చేశాడనే జ్ఞానం తమకెక్కడ లభ్యమయిందీ?" అడిగాడు రచయిత. మౌనాన్నుంచి బాహ్యానికొస్తూ.

"చంపేశారు! తమరు రచయితలు కాదూ ? తమ అభిమతం ఆయన బౌద్ధమత ప్రచారకుడు కాదనా?" అడిగాడు రిసెర్చి.

"అనే అంటున్నా"…. అన్నాడు రచయిత.

"చిత్రం ! అసలీ రచయితగారు రాముడికి సీతేం కాదనే పద్ధతిలో తర్కాన్ని వుటంకిస్తున్నట్టున్నారు ! అయ్యా రచయితగారూ. ఈ బౌద్ధమతాన్ని సృష్టించిందీ, ప్రచారం చేసిందీ ఆ బుద్ధుడుకాక మరెవరైందీ సెలవిస్తే విని ఆనందించగలమని మనవి." అన్నాడు రిసెర్చి.

"అలా సృష్టించిందీ, ప్రచారం చేసిందీ మీరూ, నేనూ మనలాంటి వాళ్ళూనూ" అన్నాడు రచయిత.

"చోద్యంగా వుంది!" ముక్కు మీద వేలేసుకున్నాడు రిసెర్చి.

"తమాషాగా వుంది!" వింత ధ్వనులొచ్చినై కొన్ని గ్రహాలనుంచి.

"బుద్ధుడు బౌద్ధమతమంటూ- ఏ మతాన్నీ ప్రచారం చేయలేదు. ధర్మపథాన మానవులు తమ జీవితాల్ని తరింపచేసుకునేందుకు పంచశీలాల్ని అలవర్చుకోవాలని ప్రతిపాదించాడు. అలాగే ఏసుక్రీస్తు కిరస్తానీ మతాన్నంటూ ప్రచారం చేయలేదు- జీవకారుణ్యాతా, పరస్పర ప్రేమా కావాలండంతప్ప. అలాగే జైనాచార్యుడు మహావీరుడూ, శంకరాచార్యుడూనూ. చివరకు మహావిష్ణువు కూడా వైష్ణవాన్ని ప్రచారం చేయలేదు" అన్నాడు రచయిత.

"మరి బుద్ధుడు మన ఆంధ్రుడు-కొంత అవునూ. మరికొంత కాడా అండీ ?" అన్నాడో విద్యార్థి—సందేహ పీడితుడై.

"కొంపదీసి చరిత్ర నడుపుచేయడం కూడా ఈ రచయితగారికే వొదిలేస్తున్నారేం, కర్మ ?" అనేశాడు రిసెర్చి.

"మీ కర్మేమిటి. మిమ్మల్నంటుకుని నా కర్మా కాలింది మరి ! మన బుద్ధి గాడిదలు కాస్తే అభిప్రాయాలూ గాడిదల్నెక్కి స్వారీ చేస్తాయిట ! బుద్ధుడు నేపాలు దేశ సరిహద్దులవాడు. అక్కడ లుంబినీవనం అనేచోట జన్మించాడుగాని మన ఆంధ్రదేశంలోని అమరావతిలో మన వేలు విడిచిన మేనమామకు పుట్టలేదు. దురదృష్టం కొద్దీ ! అలాగే బీహారు రాష్ట్రం, గయలో ఒక రావిచెట్టుకింద బుద్ధుడికి జ్ఞానోదయం కలిగినందువల్ల అక్కడ బుద్ధ గయ దేవాలయం నిర్మాణమవటమూ, అలాగే బుద్ధ నిర్యాణానంతరం ఆయన ధాతువులు అనేక దిక్కులకు పంపకమై నిక్షిప్తమైన ఆ ధాతువుల మీద పూజార్థమై స్తూపాలు నిర్మాణమవటమూ జరిగినై:" అన్నాడు రచయిత.

"నమ్మేట్టుగా లేదు!" ముక్తసరిగా అన్నాడు రిసెర్చి.

"నేను చెప్పిన యదార్థాన్ని నిజంగా మీరు నమ్మితే నన్ను నేను కొరత వేసుకుంటాను !" అన్నాడు రచయిత.

"దారుణం !" అన్నాడు రిసెర్చి.

"కనీవినీ ఎరుగనీ, భరింపరానీ భయంకర దారుణం - అని అనాలి -" అంటున్న విద్యార్థి పీకపిసికినట్టయి - నోరు టప్పున మూతపడింది —

కోలాహలం, అరుపులు, కేకలు, పెడబొబ్బలు-తోసుకుంటున్నారు. గిచ్చుకుంటున్నారు. జుట్టు పీక్కుంటున్నారు. పమిటలు లాగుతున్నారు. వళ్ళూడ్తున్నయ్: పోలీసులు అమ్మ, పోలీసులు! కార్లొస్తున్నాయి హారన్లు నొక్కుతున్నారు. హెడ్‌లైట్స్-వచ్చారు వారొచ్చారు, ముఖ్యమంత్రిగారొచ్చేశారు. తప్పుకోండి. దారి-అని గొంతులు చిరిగి పేలికలై సహస్ర స్వరాల్తో ఆవరణ మారు మోగింది.

ముఖ్యమంత్రిగారు సభ ప్రారంభించారు.

"నమస్కారం. ఆలస్యం అయింది మరి, మీకు కోపం వచ్చుంటుంది కూడా. ఆ దోషం నేనొచ్చిన విమానం తాలూకు యంత్రాల దంటాను. పాపం, ఆ విమాన చోదకులు కంగారుపడ్డారు! చివరికి కిందా మీదాపడి సురక్షితంగా నన్నిక్కడికి చేర్చారు!

మా నాయనా, మీ నాయనా, వాళ్ళతాత ముత్తాతలూ ఒంటెద్దు బండెక్కారు, రెండెడ్ల బండెక్కారు, ఆ బళ్ళమీదే వారు దేశమంతా తిరిగారు! వారికి లోపం ఎక్కడా కలగలేదు! వారు ధన్యులు! వారి జీవితాలు సాఫుగా వెళ్ళిపోయినై ! రైలు బళ్ళొచ్చినై, బస్సులొచ్చినై, సొంతకార్లొ


# BETTER ENGLISH

**Learn to Speak and Write**

A Correspondence course in Spoken and Idiomatic English for those who aspire to advance in their college, career, business and social life. Ask for free prospectus.

Qualification : Matriculation (or its equivalent) or Graduation.

ROYAL INSTITUTE OF ENGLISH,
4–8–325, Ramalayam Lane, Koritepadu, GUNTUR-7.

# దరఖాస్తులు కోరబడుచున్నవి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే రిజిష్టరు చేయబడినది

ఉద్యోగములు : 1. Clerks. 2. Cashiers. 3. Accountants 4. FieldMan 5. Field Asst. 6. Sub Asst 7. Field Mastry. 8 Craft Teachers.
విద్యార్హత : VIIth Pass, S S.C., Inter, Degree Pass or Fail.
జీతము : రు. 480/- నుండి రు. 720/-లు వరకు.

పై విద్యార్హతలు గలవారు అగ్రికల్చర్, అకౌంటెన్సీ, బ్యాంకింగ్ కోర్సులందు Regular/Postal ద్వారా శిక్షణ పొంది జులై నెలాఖరులో జరుగు ప్రభుత్వ పరీక్షలందు ఉత్తీర్ణులైనవారు పై ప్రభుత్వోద్యోగములలో నియమింపబడుటకు అర్హులు. రెగ్యులర్ విద్యార్థులకు భోజన, హాస్టలు వసతి కలదు. దరఖాస్తుఫారము, పూర్తి వివరములకు 10 రోజులలోగా 15 పై పోస్టు స్టాంపులు 3 క్రింది అడ్రసుకు పంపి పొందవచ్చును

**PRINCIPAL**
S. N. A. T. Training Institute, Chilakaluripet, Guntur Dt (A.P.)

# నమ్మజాలగలరా?



## నోబెల్ బహుమతులు రాని గొప్ప రచయితలు

'రష్యా సాహిత్యం' పేరు చెప్పగానే ప్రముఖ రచయితలు- 'టాల్‌స్టాయ్', 'చెకోవ్' పేర్లు ముందు చెప్పితీరాలి.




నాటకరంగ చరిత్రలో కొత్త మార్గాలు తొక్కిన ఘనాపాఠి 'ఇబ్సన్'! 'షా' లాంటి ప్రపంచ ప్రముఖ నాటక రచయితతో పాటు మరెందరో 'ఇబ్సన్' ప్రభావానికి గురయ్యారు. ఆంగ్ల నవలా చరిత్రలో చెరగని స్థానం థామస్ హార్డీది! 'మానవాతీత శక్తి ఏదో ఈ జగన్నాటకం ఆడిస్తోంది'అనే అంశం చెప్పిన ప్రముఖ కవి, నవలా రచయిత హార్డీ! అమెరికా వారి హాస్యానికి కొత్త భాష్యం చెప్పిన మేటి కథ, నవలా రచయిత 'మార్క్‌ట్వయిన్'! 'సైకోయనాలసిస్' అనే కొత్త మనస్తత్వ శాస్త్ర ప్రతిపాదనతో ప్రపంచ మేధావుల ఆలోచనా తీరునే ప్రభావితం చేసిన "సిగ్మండ్ ఫ్రాయిడ్", ప్రపంచ ప్రముఖ నవలా రచయిత్రి, 'భావనా ప్రవంతి' అనే రచనా విధానాన్ని రూపొందిస్తూ రచనలు చేసిన 'వర్జీనియా వుల్ఫ్'ల పేర్లు సాహిత్య నోబెల్ బహుమతులకు అర్హమైనవిగా స్వీడిష్ నోబెల్ బహుమతుల కమిటీలకు సిఫార్సు చేయబడ్డాయి. అయితే వీళ్ళకెవరికీ 'నోబెల్ సాహిత్య బహుమతులు' రాలేదు. రాజకీయాలు లేని రంగం లేదుకదా!

— బీబీజాన్

చ్చినై. అప్పటికీ వేగంచాలక విమానాలు దింపుకున్నాం! మరి ఏమయింది? వాటి యంత్రాలు చెడ్తున్నాయ్! మరి వేగం అనేమాటకు అర్థం ఏమయింది? వ్యర్థమయింది - చూశారా?

అందుకు మీ మనసుకు గాయాలు తగిలి బాధననుభవించారు! ఎందుకింత బాధననుభవించారు? అయినా మీ రెండుకింత ఓర్పు.సహనంతో చూచున్నారు? ఏ మహత్తర అగోచరశక్తి మిమ్మల్నావహించి యీ రకంగా కూచోపెట్టిందో ఏ ఒక్కరైనా వూహ చేసివుండిరా? వుండివుంటదు.

ఆ మహత్తర లోకోత్తరశక్తే ఆ బుద్ధ భగవానుడు! ఆ బుద్ధదేవుడే మిమ్మల్నిక్కడకు రప్పించాడు!మీరొచ్చి కూచున్నారు. నేనూ, మీరూ కేవలం నిమిత్తమాత్రులం అంటాను. (ఆ భగవానుడు చెప్పిన నాలుగు మంచిముక్కలు మా చెవిన వేయండి' అనంటున్న ప్రేక్షకుల్లోని ఆ వ్యక్తి పీకనెవరో పిసికారు) ఆ బుద్ధదేవుణ్ణి గురించిన పరిశోధనలు యిప్పటికి నా తల వెంట్రుకలన్ని జరిగినై! ఇంకా అంతకుమించి జరుగుతున్నాయ్! యిట్టి పరిస్థితుల్లో ఆయన్ని గురించి ఎవరేమి చెప్పదల్చుకున్నా అజ్ఞానంగానూ, సాహసంగానూ వుంటుంది! మన ప్రభుత్వం ఆ బుద్ధ భగవానుడి పంచశీలను మన రాజ్యాంగంలో పొందుపరిచే వుంచింది! అందువల్ల ఆ బుద్ధ దేవుడికి నేనూ, మీరూ ప్రస్తుతం మనసారా 'బుద్ధం శరణం గచ్ఛామి' అని ప్రార్థిద్దాం- జైహింద్!"

ఫొటో బల్బులు తళుక్కుమన్నాయ్! కరతాళధ్వనులు మారుమోగినై! ముఖ్యమంత్రిగారు చిరునవ్వుల్తో వేదిక దిగారు.

"అంతేనా?" అన్నారెవరో.

"ఇంకేంతోయ్?" యింకోరన్నారు.

"ముఖ్యమంత్రిగారుకదా- కాస్తేమన్నా లోతుగా విషయాలుంటయ్యేమోనను కుంటే- తుస్సుమందే?" మరొకరన్నారు.

"నోరు ముయవోయ్ -" చప్పునన్నారెవరో.

పత్రికా విలేకర్లు నోట్సు రాసుకుంటూండగా, ఫొటో బల్బులు తళుక్ తళుక్ మంటూంటే ముఖ్యమంత్రిగారు కళా ప్రదర్శనావిష్కరణచేసి, ప్రదర్శన వీక్షించేందుకు ముందుకు సాగారు. వారి ననుసరించి మంత్రివర్గం తాలూకు ఓ నలుగురూ, వారితోటే మ్యూజియం క్యూరేటరూ, కొంచెం దగ్గర్లో నలుగురు పోలీసధికార్లూ వారి అవతల దళగ్రహకూటమి బృందం. వారి వెనక శ్వేత వస్త్రాలూ, కోరాఖద్దరు సిల్కు వుత్తరీయాల్తో వున్న ఆ యిద్దరు మధ్య వయస్కులూ వున్నారు.

"ఇదేమిటి?" ముఖ్యమంత్రిగారు ఒక చిత్రంవద్ద ఆగి ప్రశ్నించారు.

"'కల' అనే చిత్రం. బుద్ధుణ్ని కనే ముందు తల్లి మాయాదేవి ఒక తెల్ల ఏనుగు తన గర్భంలోకి ప్రవేశిస్తున్నట్లు కల కంటుంది!" క్యూరేటరు వివరించాడు.

"మీకు సరీగా తెలుసా?" ప్రశ్నించారు ముఖ్యమంత్రి.

"మరి- చరిత్ర అలా చెబుతున్నది-" అన్నాడు క్యూరేటరు తెల్లమొహంవేసి.

"చరిత్రలు మార్తుంటయ్. మీరు గమనిస్తుంటారో, లేదో!" అన్నారు ముఖ్యమంత్రి.

"చిత్తం- నేనీమధ్య చరిత్రలో జరిగిన మార్పులు గమనించడం జరిగిందిగాని ఒకటో, అరో నా దృష్టినుంచి తప్పుకుపోయి వుండవచ్చు-" కంగారు పడ్తూ అన్నాడు క్యూరేటరు.

"కాస్తసరీగా గమనిస్తుండండి— యిక్కడ యిదేమి?" యింకో చిత్రం వేపు మెడ సంజ్ఞతో ప్రశ్నించారు ముఖ్యమంత్రి ముందుకు కదుల్తూ.

"లుంబినీవనంలో మాయాదేవి బుద్ధుణ్ణి ప్రసవిస్తున్న దృశ్యం" అన్నాడు క్యూరేటరు జంకుతూ.

"అనుకున్నా - కాని చిత్రంలో లోపాలున్నయ్. మన చిత్రకారులు పాతపత్ర

తులు మానుకోవాలి - యిదేం చిత్రం ?" అడిగారు ముఖ్యమంత్రి ముందుకు కదుల్తూ.

"మహాభినిష్క్రమణ !" చెప్పాడు క్యూరేటరు.

"నాకు తెలుసయ్యా మహానుభావా! నేనందం నలుగురుకూ అర్థమయేట్టు తెలుగులో చిత్రం పేరు పెట్టొచ్చుగా అని. ఆ పిల్లకాయల్తో చెప్పండి. మరి మేం సెలవు తీసుకుంటాం." అంటూ చప్పట్లు, తాళాలూ, ఫొటో తళుకుల మధ్యా నమస్కారాల్తో ముఖ్యమంత్రిగారు నిష్క్రమించారు.

"బుద్ధం శరణం గచ్ఛామి." మూలిగి నట్టన్నారెవరో.

"ఏమోననుకున్నా. మన ముఖ్యమంత్రిగారు చావ వున్నవాడే!" సంతృప్తి వ్యక్తంచేశాడు రిసెప్షన్ ప్రదర్శనలోంచి బయటపడ్తూనే.

"మహానుభావా. తమరు ధన్యజీవులు! మమ్ముకి శతాక సన్నివేశానికి చేర్చి పుణ్యం కట్టుకున్నారు! కాలం కలిసిరాక తమరు మా వెంట పడ్డారుగాని తమరు కేవలం ముఖ్యమంత్రిగారి భృత్యవర్గంలో వుండవలసినవారు!" అన్నారు రచయిత.

'పాహిమాం-పాహి-పాహి' అన్నాడో విద్యార్థి.

"అయ్యా. రిసెప్షన్‌గార్ని సాంతం మాట్లాడనీయడం కనీస ధర్మం" అన్నారెవరో.

"మన ముఖ్యమంత్రిగారికి ఈ కళా ప్రదర్శన నూరుపాళ్ళూ నిరుత్సాహపరిచినట్లు నా బుద్ధికి తట్టడం అలా వుంచుతే — ఇక ప్రదర్శన చూస్తుంటే నాకు కలిగిన అభిప్రాయం తెలుపనీయండి! పాపం. ఆ పిల్లకాయ లెవరో ఆ చిత్రాలవుతే వేశారుగాని అవికాస్తన్నా తెలిసేట్టుగాలేక ఆయోమయంగా వుండి - పాపం. ఆ పిల్లకాయలకు అనుభవం తక్కువేమోననే భావనకలిగి-" రిసెప్షన్ అంటూపోతుంటే-

"మీ భావనలూ. మా భావనలూ ఏకీభవించగలవని నా భావం" అన్నాడు డాక్టరు రిసెప్షన్‌ను దీర్ఘాలు తీయనీయకుండా.

"మీ భావాలు దౌర్భాగ్యంగా వున్నయ్! మీరు చూసి తెలుసుకునే ప్రదర్శనలు వేరు-పాపం. మీరు తప్పు చోటికి వచ్చి మీ అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చేసుకున్నారు" అన్నాడు రచయిత.

"ఏ ప్రదర్శనకైనా అందరూ చూసేందుకా యింకొందుకా? మమ్మల్ని మీరు యిన్సల్టుచేసే మీ అర్హతేమిటి ?" అడిగారు మేధావులు.

"మన మేధావులవారు ప్రశ్నించినది వినముచ్చటగా వుంది! వారు సెలవిచ్చినట్టు అట్టి ప్రదర్శన మనమందరమూ తిలకించవచ్చనే ధర్మం. ఒక పాలయితే తదనంతరము ప్రదర్శనపై మన అభిప్రాయాలు యథేచ్ఛగా తెలుపవచ్చనే ధర్మం రెండుపాళ్లు వుండవచ్చని విజ్ఞులు సెలవిచ్చివున్నారు!" విడమర్చి తెలిపాడు రిసెప్షన్.

"మహాశయా, అన్ని పాళ్ళలోనూ దట్టించిన తమ ధర్మం తుక్కురకందని తెలుపవలసివచ్చి విచారిస్తున్నాము. ముఖ్య విషయం, ఆ చిత్రాల్లో వున్న ఏ విషయమూ మీకు తెలియదు — తెలుసుకునే ఆసక్తి కూడా వున్నట్టు లేదు. కనుక ఆ చిత్రాలపైనా ఆ చిత్రకారులపైనా బురదచల్లే అర్హతకన్నా మీకు లేదు. మీకు బుద్ధుడెవరో, ఎక్కడివారో తెలియదు; మన అమరావతీ. నాగార్జునకొండ గురించీ, బౌద్ధ యుగాల్లో వాటి పాత్రేమిటో



ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## 1981 ఉగాది మినీ కథల పోటీకి వచ్చిన కథలలో సాధారణ ప్రచురణకు తీసుకున్న కథల జాబితా

1. పిచ్చుక గూళ్ళు —శ్రీ ఎన్. సంజీవ్, వరంగల్
2. కాలూ —శ్రీమతి రమాశ్రీరామ్, న్యూఢిల్లీ
3. గాంధీని చంపిన దేశం —శ్రీ నైనారు మురళి, తిరుపతి
4. ఈ తరం యెటు పోతున్నది? —శ్రీ అల్లంశెట్టి వెంకట స్వామిబాబు, యాజలి
5. వయొలినిస్ట్ —శ్రీ పరిమి నాగేశ్వరరావు, చింతలపూడి
6. $\frac{1}{2}+\frac{1}{2}=1+10$ —శ్రీ పప్పుల వెంకట రామచంద్ర శర్మ, వరంగల్
7. చేనే కంచెను మేస్తే —శ్రీ ఇసుకపల్లి పురుషోత్తం, హైదరాబాద్
8. జీరో —శ్రీ డి. బి. వెంకటరత్నం, విశాఖపట్నం
9. ఆకలి, ఆదా —శ్రీ ఎన్. రవీందర్‌రావు, హైదరాబాద్
10. బంధం —శ్రీ సూర్యదేవర రవికుమార్, దుత్తలూర్
11. అభ్యుదయం —శ్రీమతి కర్లపాలెం సరోజా హనుమంతరావు, విజయవాడ
12. ఇద్దరి మనసులు ఒకటాయే! —శ్రీ పి. ఉదయభాస్కర్, విజయనగరం
13. పాపం రామం —శ్రీ కె. వి. రామిరెడ్డి, అనంతపురం
14. నిర్ణయం —శ్రీ కంచుమర్తి వెంకటేశ్వరరావు, విజయనగరం
15. పాపం మంగమ్మ! —కుమారి కోకా శైలజ, బెంగుళూరు
16. జీవి —శ్రీ కన్నేపల్లి గోపాలకృష్ణ, టెక్కలి
17. మగవాళ్ళూ మీరు మారాలి —శ్రీ జయంపు కృష్ణ, జయంపు
18. నల్లపిల్లి —శ్రీ సాధనాల అలెగ్జాండర్, ఖమ్మం
19. బ్లేడు —కుమారి ఎ. సువర్ణజ్యోతి, ఉండి
20. సానుభూతి —శ్రీ యెలిశెట్టి శంకరరావు, విజయనగరం
21. ముద్రారాక్షసం —శ్రీ యల్. యస్. రావ్, అడిగొప్పుల

సంక్రాంతి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలతో పాటు, మాకు నిత్యం టపాలో నేరుగా వచ్చే కథల నుంచి ఎంచుకున్న కథలను జోడించి, ఈ లిస్ట్‌లోని మినీ కథలతోసహా రచయితలకు అసౌకర్యం కలగకుండా వీలువెంబడిని అన్ని రకాల కథలనూ వారం వారం ప్రకటిస్తాము. రచయితలు, పాఠకలోకం మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

—ఎడిటర్.

అసలే తెలియదు. మీకు స్తూపాల అర్థం తెలియదు: బుద్ధుడి జ్ఞానోదయం గురించిన వుదంతమూ తెలియదు: బౌద్ధ కళల్ను గురించిన మీ జ్ఞానం అధమ రకపు అజ్ఞానం !" అన్నాడు రచయిత.

"దారుణం ! రౌడీ ముఠా నాయకుడు !" చిన్న కేకపెట్టాడు రిటైర్డ్.

"ముఖ్యమంత్రిగారి సభలో గొడవ లేవదియ్యాలని చూశాడు ఈయనే గాంవాల్ను" అన్నారెవరో.

"కుట్ర !" అరిచారెవరో.

"కమ్యూనిస్టయి వుంటాడు-రాజకీయ కుట్ర !" యింకోరరిచారు.

"వుండవయ్యా—కిందటి ఎన్నికల్లో మనవాళ్ళు కమ్యూనిస్టుల్తో కొన్నిచోట్ల పొత్తు కలిపారు-" మరొకరన్నారు.

"అయితే సాదా కుట్రే !" యింకోరన్నారు.

"పట్టుకోండి—"

"నలగ పొడవండి-"

అరుపులు- గావుకేకలు- "పోలీసులు—పరుగెత్తండి- పారిపోండి—"

నాలుగు మూలలకూ పరుగెత్తారు.జనం ప్రహరీ గోడలపైగా ఎగిరారు—

క్షణాల్లో మ్యూజియం మైదానం నిర్మానుష్యమైంది- ఒక మూల దట్టంగా వున్న క్రోటన్ల దుబ్బుల వెనకతప్ప.

"ఎవరు మీరు?" అడిగాడు ఆ దట్టంగా వున్న దుబ్బుల వెనక పడున్న రచయిత, తనను మెల్లిగా ఎత్తుకున్న ఆ శ్వేత వస్త్రాలూ, వుత్తరీయాలూ కప్పుకున్న ఆ యిద్దరు వ్యక్తుల్ని అనుమానంగా చూస్తూ.

"మేమిద్దరం ఆ కళాప్రదర్శన చిత్రాలు వేసిన చిత్రకారులం. మీకు దెబ్బలు బాగా తగిల్నయ్యా? మీరిటు పరుగెత్తటం చూశాంగాని— ఆ ముఠా స్థాయికి దిగలేని నిస్సహాయులం- క్షమించండి," అన్నారు చిత్రకారులు.

"ఒళ్ళు హూనంఅయింది-అంతే. తల పగిల్న లక్షణాలేం లేవు-నయం! ఒక్కోసారి చెప్పకూడని నిజాన్ని చెప్పడంవల్ల నిజం నిజంగా కుట్రకింద మార్తం- మీకిదే ప్రథమానుభవం అనుకుంటా. మీ కళాదర్శనా-ప్రత్యేకించి కొన్నిచిత్రాలూ నా హృదయాన్ని పెనవేసుకున్నయ్; అందుకు మనసారా మిమ్మల్నభినందించనీయండి-పరవాలేదు-ఒళ్ళుకొంచెం స్వాధీనంలో కొస్తున్నది. నిజానికి బుద్ధుడి జీవితం గురించి తెలుసుకుంటానికి ఎవరే కొంత ఆసక్తిచూపినా మీ కళాప్రదర్శన అర్థం కానంతగా వుండదనుకుంటా." అన్నాడు రచయిత మెల్లిగా లేచి కూచుంటూ.

"మీరు చెప్పిందాంట్లో నిజం చాలా వుంది. కాని కళ మన సమీపానికి రాగలిగేది కొంత పరిశీలనా సాధన వుంటేనే సాధ్యమవుతుంది! మీరు మనసు విప్పి మా చిత్రాల్ని గురించి తెలిపిన అభిప్రాయాలు మా హృదయాల్ని ఆనందంతో నింపినై ! యివాల్టి మీ చర్య,కళను మైలపడనివ్వలేదని చెప్పగలం.అందువల్లే ఒక్క విషయం దాపరికం లేకుండా మిమ్మల్నడగా లనుకుంటున్నాం. ఈ కళా ప్రదర్శనకు మా యిద్దర్నీ నియోగించారు. మేమూ చిత్రాల్ని కష్టపడి వేశాం, కాని మేమక్కడ వున్నట్టెవరూ...."